మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితారెడ్డిని సన్మానిస్తున్న జంగారెడ్డి

ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలి

కందుకూరు, మార్చి 31: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తెలిపారు. దెబ్బడగూడలో జరిగిన ఈదమ్మ దేవాలయ వార్షికోత్సవంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితారెడ్డితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఏనుగు శ్రావణి, సువర్ణ, జంగయ్య, నాయకులు అందుగుల సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, ఎండీ అష్జల్ బేగ్, పాండురంగారెడ్డి, ప్రశాంతి, సరికొండ పాండు, జగన్, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

బోనాలు తీసుకెళ్తున్న మాజీ సర్పంచ్ శ్రావణి జంగారెడ్డి, మహిళలు

ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుంది

రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

కందుకూరు, మార్చి 31: ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్ ఎండీ అష్జన్ బేగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి విస్లవత్ ఆంజనేయులు నాయక్ ఆదివారం రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్‌గా నియమితులైన నర్సింహారెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన 6 హామీల్లో భాగంగా ఇప్పటికే 5 హామీలను అమలు చేసిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు కేతావత్ మోహన్ నాయక్, జానియ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం

సైదాబాద్, మార్చి 31: ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని దామోదర్ సంజీవయ్య నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రమణ పంతులు ఆధ్వర్యంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు బసర్ల హరినాథ్, బొమ్మల ప్రశాంత్, రమేశ్, సాయి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రభుత్వ ముద్రణాలయంలో డీటీపీ విభాగంలో జూనియర్ మేనేజర్ హోదాలో పదవీ విరమణ పొందిన చెవ్వ మహేశ్ కుమార్‌ను సన్మానిస్తున్న బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, బీఎంఎస్ జాతీయ నాయకుడు లక్ష్మారెడ్డి, చంచల్‌గూడ ప్రభుత్వ ముద్రణాలయం మాజీ డీజీఎం ప్రసాద్, రామాకాంత్, బీఆర్ఎస్ పార్టీ సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు. - సైదాబాద్, మార్చి 31

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

సహారాస్టేట్స్‌కాలనీలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రిటైర్డ్ ఆర్డీఓ వెంకటాద్రి, చిత్రంలో కాలనీ మాజీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, సామాజిక కార్యకర్త గంగదాసు కృష్ణారెడ్డి

మన్సూరాబాద్, మార్చి 31: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీలో సామాజిక కార్యకర్త గంగదాసు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం రిటైర్డ్ ఆర్డీఓ వెంకటాద్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ.. రోజు రోజుకూ పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ప్రజలు సంచరించే ప్రధాన కూడళ్లు, చౌరస్తాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు ముందుకు రావాలని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా ప్రతి వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న సామాజిక కార్యకర్త గంగదాసు కృష్ణారెడ్డి ఎంతో అభినందనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహారాస్టేట్స్ కాలనీ మెయింటెనెన్స్ కమిటీ మాజీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, నాంపల్లి రామేశ్వర్‌రావు, శీనయ్య, పెంటయ్య, మేకల ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, వేముల ఆనంద్‌కుమార్, రామన్నగౌడ్, ప్రసాద్‌రావు, సుదర్శన్‌రెడ్డి, నర్సింహాగౌడ్, అనంత్‌రెడ్డి, రవిచంద్ర, లోకనాథం, ప్రతాప్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వాతి రెసిడెన్సీ కాలనీ నూతన అధ్యక్షుడిగా ఏ.మహేందర్‌రెడ్డి

మన్సూరాబాద్, మార్చి 31: హయత్‌నగర్ పరిధి స్వాతి రెసిడెన్సీ కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం కాలనీలో నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడిగా ఏ.మహేందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలనీలో మరోసారి సమావేశాన్ని నిర్వహించి అందరికి అమోదయోగ్యమైన రీతిలో పూర్తిస్తాయి కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కందుకూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

కందుకూరు, మార్చి 31: పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి కృషి చేస్తున్నట్లు కందుకూరు పోలీస్ స్టేషన్ సీఐ మక్బూల్ జానీ తెలిపారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని నేదునూరు, పులిమామిడి, బాచుపల్లి, దన్నారం, చిప్పలపల్లి గ్రామాల్లో సీఐఎస్ఎఫ్ (కేంద్ర సాయుధ) బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా ప్రశాంతంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం కల్పించవద్దని సూచించారు. ఆరాచక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించడానికి కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎవరికీ బయపడకుండా తమ ఓటును పోలింగ్ కేంద్రాలకు వెళ్లి వినియోగించుకోవాలని కోరారు. ఎవరైనా బెదిరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని.. పోలీసులు రక్షణగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదులు, సీఐఎస్ఎఫ్ సీఐ సూర్యనారాయణ, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

బడంగ్‌పేట, మార్చి 31: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కళాశాల చైర్మన్ ఎస్.చలమారెడ్డి తెలిపారు. నాదర్‌గుల్‌లోని స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల 20వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ ఎస్.చలమారెడ్డి హాజరయ్యారు. కళాశాలలో ఉత్తమ సేవలు అందించిన వారికి చైర్మన్ బహుమతులు అందజేశారు. పలు ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు.. సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థులు నిర్వహించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. యువత సాంకేతికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకట కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మహేశ్వర దత్త, డీన్ గిరిధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి దేవాలయ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు

మన్సూరాబాద్, మార్చి 31: మన్సూరాబాద్ డివిజన్ పరిధి విజయశ్రీకాలనీలోని పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయ అష్టమ వార్షిక బ్రహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. యజ్ఞాచార్యులు కొండపాక రామాచార్యులు పర్యవేక్షణలో ఏప్రిల్ 6 వరకు బ్రహోత్సవాలను నిర్వహించనున్నారు. బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం పలు పూజా కార్యక్రమాలను భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం ఉదయం ఉత్సవారంభస్నపనం, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ పూజలు నిర్వహించడం జరుగుతుంది ఆలయ కమిటీ అధ్యక్షుడు చీర్క నర్సిరెడ్డి తెలిపారు. ఏప్రిల్ 4న వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మార్గం రాజేశ్, దేవాలయ కమిటీ కార్యదర్శి పోరెడ్డి రమణారెడ్డి, కోశాధికారి బొడిగె లోకేశ్వర్ గౌడ్, బి.నర్సిరెడ్డి, అర్చకులు రామకృష్ణాచార్యులు కంజర్ల తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

మన్సూరాబాద్, మార్చి 31: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. నాగోల్, బండ్లగూడ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ (సౌత్‌జోన్ హైదరాబాద్) లీగ్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి క్రీడల్లోను గెలుపు, ఓటములు సహజమేనని తెలిపారు. ఓడిన వారు మరింతగా శ్రమించి రాబోయే కాలంలో మంచి ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ లీగ్ సౌత్‌జోన్ కోఆర్డినేటర్ డాక్టర్ మాక్స్‌వెల్ ట్రావెర్, ఎస్‌కే పాష, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బండ్లగూడలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

శ్రీ గణపతి సచ్చిదానంద శిష్య బృందంచే ప్రత్యేక పూజలు



శ్రీసాయినగర్ కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మన్సూరాబాద్, మార్చి 31: ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆశిస్తూ నాగోల్ డివిజన్ శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయంలో ఆదివారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమ శిష్య బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు ఆలయంలో భగవద్గీత పారాయణాన్ని పఠించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పోచబోయిన గణేశ్ యాదవ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మికమైన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సేవాభావాలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బాలమురళీ శర్మ, కె.యాదగిరి, వై.హన్మంతరావు, పీవీ రమణమూర్తి, ఎం.అశోక్, జి.రమేశ్‌కుమార్, పి.సత్తిరెడ్డి, బి.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాటి కాపరుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

కందుకూరు, మార్చి 31 : రాష్ట్ర ప్రభుత్వం కాటికాపరుల సమస్యలను పరిష్కరించాలి మాల బ్యాగరి కాపర్ల సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు చెన్నకేశవులు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాటి కాపారులకు నెలకు రూ.25వేల వేతనం ఇవ్వాలని కోరారు. అదే విధంగా పింఛన్ పథకాన్ని అమలుతో పాటు హెల్త్ కార్డులు, ప్రమాదంలో మృతి చెందితే రూ.20లక్షల బీమా ప్రకటించాలని కోరారు.

రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా సత్తయ్య..

కందుకూరు గ్రామానికి చెందిన గాదే సత్తయ్యను రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు మాల బ్యాగరి కాపర్ల సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు చెన్నకేశవులు ప్రకటించారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా గాదే మల్లేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాదే కుమార్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాల బ్యాగరి కాపర్ల సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు చెన్నకేశవులు

రేపటి నుంచి చాగంటి ప్రవచనాలు

సైదాబాద్, మార్చి 31: సైదాబాద్ డివిజన్ పరిధిలోని గడ్డిఅన్నారం ఎస్‌బీహెచ్-బి కాలనీలోని కోదండ రామాలయం ఆవరణలో ''శ్రీరామాయణ వైభవం''పై మూడు రోజులపాటు ప్రవచన సార్వభౌమ, వాచస్పతి బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శ్రీకోదండ రామాలయం కమిటీ అధ్యక్షుడు రావికంటి శ్రీనివాస్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 6 నుంచి రాత్రి 8:30 గంటల వరకు ప్రవచన కార్యక్రమం కొనసాగుతుందని, బుధవారం, గురువారం వరకు ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి రాత్రి 8:30గంటల వరకు ప్రవచనాలు కొనసాగుతాయని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను దృష్టిలో పెట్టుకొని హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం



మాజీ ఎమ్మెల్యే కిచన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన లింగస్వామిగౌడ్, ఎల్లన్న, యాదవరెడ్డి తదితరులు

ఆర్కేపురం, మార్చి 31 : అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే కిచ్చనగారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్‌కు చెందిన ముప్పిడి లింగస్వామిగౌడ్, వంగూరి యాదవరెడ్డి, శ్రీనివాసులు, పగడాల ఎల్లయ్య, శ్యాంసుందర్‌గౌడ్, మారం సుజాతారెడ్డి ఆదివారం కిచ్చనగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి తగిన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పున్న గణేశ్, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, గల్ల రవీంద్ర, పిట్ట హరినాథ్‌రెడ్డి, బండి మధుసూదన్‌రావు, మహేందర్, సురేశ్, కాళిదాస్, సైదులు, శ్రీకాంత్‌రెడ్డి, విప్లవరెడ్డి తదితరులు ఉన్నారు.

హామీల అమలుకు ప్రభుత్వం కృషి

కర్మన్‌ఘాట్ కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. చిత్రంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, తదితరులు

చంపాపేట, మార్చి 31: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రజా పాలనతో తెలంగాణ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అధ్యక్షతన ఆదివారం కర్మన్‌ఘాట్‌లోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం వంద రోజుల్లోనే ప్రజా పాలన కొసాగిస్తూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ తెలంగాణ ప్రజల ఆదరాభిమానాలు ప్రభుత్వం చూరగొన్నదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇదే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపాంచారో..! అదే పార్లమెంట్ నుంచి ఎంపీగా పోటీచేస్తున్న అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని కూడా అదే భారీ మెజార్టీతో గెలిపించుకునేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పని చేయాలని సూచించారు. ఇందు కోసం బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేత్తం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిదులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, గజ్జి భాస్కర్‌యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కల్లెం సుజాతారెడ్డి, కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాశ్ గౌడ్, సామ రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్, మల్లాపురపు శాలిని, పేమ్‌నాథ్‌గౌడ్, ఉమా శ్రీనివాస్, నాయకులు ఎస్వీ కృష్ణప్రసాద్, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, ఆయా డివిజన్ల అధ్యక్షులు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.